బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతర కృషి

బాధ్యతలు స్వీకరిస్తున్న చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

చేవెళ్లటౌన్, ఏప్రిల్ 1 : చేవెళ్ల బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేశ్ గౌడ్ తెలిపారు. మంగళవారం వారు నూతన కమిటీ సభ్యులతో కలిసి బాధ్యతలు చేపట్టారు. నూతనంగాఎన్నికైన వారిలో ఉపాధ్యక్షులుగా కృష్ణ, నర్సింహులు, సంయుక్త కార్యదర్శిగా యాదగిరి గౌడ్, కోశాధికారిగా రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్‌గా మల్లేశం, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శిగా ప్రభాకర్ రెడ్డి, మహిళా ప్రతినిధిగా గీతావనజాక్షి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా యాదయ్య, ప్రదీప్‌రెడ్డి, ప్రకాశం, శివరాజ్ గౌడ్, రవీందర్ ఉన్నారు. అనంతరం వారు మట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

- 21 జీవాలు మృత్యువాత.. 9 గొర్రెలకు తీవ్ర గాయాలు
- రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడి ఆవేదన

మొయినాబాద్, మార్చి 1 : గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయడంతో 21 జీవాలు మృత్యువాత పడ్డాయి. 9 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్‌లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన జవ్వోజి రవి యాదవ్ వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం కోసం పాడిగేదెలు, 30 గొర్రెలను పెంచుతున్నాడు. రోజు మాదిరిగానే మేతకు తీసుకెళ్లి సాయంత్రం దొడ్డిలో ఉంచి ఇంటికెళ్లాడు. సోమవారం అర్ధరాత్రి 8 వీధి కుక్కలు గుంపుగా వచ్చి గొర్రెల మందపై దాడి చేశాయి. ఈ దాడిలో 21 గొర్రెలు మృత్యువాత పడగా, 9 జీవాలకు తీవ్ర గాయాలయ్యాయి. దొడ్డి దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆ కనెక్షన్‌ను మొబైల్ ఫోన్‌కు లింక్ పెట్టుకున్నాడు. దాడి సమయంలో గొర్రెల అరుపులతో పాటు సీసీ కెమెరాల్లో చూసిన వెంటనే రవియాదవ్ అక్కడికి వెళ్లేసరికి కుక్కలు పరుగులు తీశాయి. దాదాపు రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆయన వాపోయాడు.

షార్ట్‌సర్క్యూట్‌తో మర్రిచెట్టుకు మంటలు

మొయినాబాద్, మార్చి 1 : షార్ట్‌సర్క్యూట్‌తో మర్రిచెట్టుకు మంటలు రాజుకున్నాయి. ఫైర్ సిబ్బంది స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జేబీఐఈటీ కళాశాల సమీపంలో జరిగింది. విద్యుత్ అధికారులు తెలిపిన వివరాలు.. జేబీఐఈటీ కళాశాల సమీపంలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి పక్క నుంచి 33కేవీ విద్యుత్ లైన్ ఉంది. విద్యుత్ లైన్ కిందనే మర్రి చెట్టు ఉండడంతో ఒక కొమ్మ తీగలకు తగిలింది. విద్యుత్ తీగల్లో ఒకటి తెగిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. స్థానిక పోలీసులు గమనించి వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. విద్యుత్ ఏఈ హము వెంటనే చేవెళ్లలోని ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం అందజేశారు. సిబ్బంది వెంటనే ఫైర్‌ఇంజిన్‌తో అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ వైర్ల కింద ఉన్న మర్రిచెట్టును తొలగించారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడికి సన్మానం

కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఆకుతోటపల్లి వాకింగ్ గ్రూప్ సభ్యులు

ఆమనగల్లు, మార్చి 1 : మాడ్గుల మండల పరిధిలోని సుద్దపల్లికి చెందిన కొప్పుల కుమార్ గౌడ్ ఇటీవల విడుదలైన తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకుల ఫలితాల్లో డిగ్రీ లెక్చరర్‌గా, జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో జూనియర్ లెక్చరర్‌గా రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. కొప్పుల కుమార్‌ను మంగళవారం ఆకుతోటపల్లి వాకింగ్ గ్రూప్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కంబాలపల్లి శ్రీను, రిటైర్డ్ తహసీల్దార్ రామచంద్రయ్య, తిరుపతయ్య గౌడ్, మల్లేశ్ గౌడ్, రాకేశ్, నవీన్, కృష్ణయ్య, ప్రసాద్, షకీల్, మహేశ్, సాయి, మహేశ్ తదితరులు ఉన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళ ప్రదర్శన

అల్లాపూర్, ఏప్రిల్ 1 మోతీనగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శన వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటుందని నిర్వాహకులు వినోద్ నేగి అన్నారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పోచంపల్లి చీరలు, ఉప్పాడ, వెంకటగిరి, ధర్మవరం, కలంకారి చేనేత డ్రెస్ మెటీరియల్, లక్నో వర్క్ గురుదేశ్, వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, తీరొక్క ప్రదర్శనలు ఎగ్జిబిషన్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ చేనేత హస్తకళ ప్రదర్శన ఈ నెల 8 వరకు ఉదయం 9 నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అలరించిన సత్య హరిశ్చంద్ర నాటకం



ఫిలింనగర్‌లోని రామానాయుడు కళామండపంలో పొత్తూరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్య నాటకోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సురభి కళా నాట్యమండలి ఆధ్వర్యంలో సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీబీ మాజీ డీజీ పూర్ణచందర్‌రావు హాజరయ్యారు. హరిశ్చంద్రుడిగా దేవనాథ్ సూరి, సురభి నిఖిలేష్, చంద్రమతిగా లక్ష్మీశ్రీ, నక్షత్రకుడిగా దుర్గాప్రసాద్ ప్రధాన పాత్రల్లో ఆకట్టుకున్నారు. అనంతరం ఫీనిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి సురేష్ కళాకారులను అభినందించారు.

- బంజారాహిల్స్,ఏప్రిల్ 1

విద్యార్థులకు అండగా ఉంటాం

- హెచ్‌సీయూ భూములను అమ్మకానికి పెట్టడం దారుణం
- బీఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి యువజన విభాగం అధ్యక్షుడు స్వామిగౌడ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ స్వామిగౌడ్

కడ్తాల్, ఏప్రిల్ 1: హెచ్‌సీయూ విద్యార్థులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి యువజన విభాగం అధ్యక్షుడు స్వామిగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూములను అమ్మకానికి పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని విమర్శించారు. హెచ్‌సీయూ ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, మేధావులను తీర్చిదిద్దిందని ఆయన తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుతున్న యూనివర్సిటీ భూములపై కాంగ్రెస్ పెద్దల కన్ను పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం హెచ్‌సీయూలోని 400 ఎకరాలను వేలం వేయడానికి బుల్డోజర్లతో చదును చేయడం దారుణమని తెలిపారు. భూములను అమ్మవద్దని శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి చేసి, అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. భూముల అమ్మకానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ
- చలో హెచ్‌సీయూని అడ్డుకున్న పోలీసులు

యాచారం : పోలీస్ స్టేషన్‌లో ఉన్న సీపీఎం నాయకులు

యాచారం, ఏప్రిల్ 1: అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ అన్నారు. చలో హెచ్‌సీయూ కార్యక్రమంలో భాగంగా సీపీఎం నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారు జామునే హౌస్ అరెస్టు చేశారు. మండలంలోని సీపీఎం నాయకులు ఆలంపల్లి నర్సంహ, భూషణ్, కుమార్, లాజర్, యాదయ్యను హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకులు అంజయ్య, బ్రహ్మయ్య, శివ, చందునాయక్, జగన్‌ను యాచారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది ప్రజాపాలన కాదని రాక్షస పాలన అన్నారు. అన్యాయంపై ప్రశ్నించే హక్కు కూడా ప్రజలకు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎచ్‌సీయూను కాపాడుకునేందుకు ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడబోమన్నారు. రానున్న రోజుల్లో రేవంత్‌రెడ్డికి పుట్టగతులు లేకుండా పోవడం ఖాయమన్నారు.

భూఆక్రమణలను ఆపివేయాలి

మొయినాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూ ఆక్రమణలను వెంటనే ఆపాలని సీపీఐ మండల కార్యదర్శి కె శ్రీనివాస్ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో హెచ్‌సీయూ భూములను తీసుకోవడాన్ని విద్యార్థులు చేపట్టిన ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి వెళ్లున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరి కాదన్నారు. మంగళవారం శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూఆక్రమణలు ఆపని పక్షంలో విద్యార్థుల ఉద్యమాలకు ప్రజాపాలన కుప్పకూలడం ఖాయమన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయకుండా ధ్వంసం చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మొయినాబాద్ : పోలీసుల అదుపులో సీపీఐ నాయకుడు

నేతల ముందస్తు అరెస్టు

కేశంపేట : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలానికి ప్రభుత్వం సిద్ధపడిన నేపథ్యంలో కేశంపేట నుంచి హెచ్‌సీయూకు బయలుదేరుతున్న వారిని కేశంపేట పోలీసులు మంగళవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కేశంపేట అంబేద్కర్ చౌరస్తాలో కొందరు అనుమానస్పదంగా తిరుగుతున్న విషయాన్ని గుర్తించిన పెట్రోలింగ్ పోలీసులు అక్కడకు వెళ్లి విచారించగా హెచ్‌సీయూ భూముల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు హెచ్‌సీయూకు పిలుపునిచ్చామని, అక్కడకు వెళ్తున్నామని చెప్పడంతో వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించినట్లు వివరించారు. అదుపులోకి తీసుకున్న వారిలో నేతలు రఘురాములుగౌడ్, శివాజీ, రమేశ్‌గౌడ్, వెంకటేశ్వర్‌జీ, విఠల్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, నర్సింహాయాదవ్, మహేశ్, కె.కుమార్, శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సింగ్, నర్సింహులు, వినోద్‌కుమార్ ఉన్నారు.

జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేశంపేట, నందిగామ, కొందుర్గు మండలాల పరిధిలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే కడ్తాల్, ఆమనగల్లు, యాచారం మండలాల పరిధిలోని గ్రామాల్లో సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.

- న్యూస్ నెట్‌వర్క్, రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 1

వలస కూలీ ఆత్మహత్య

కేశంపేట, ఏప్రిల్ 1 : వలసకూలీ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. సీఐ నరహరి తెలిపిన వివరాలు.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాధేశ్యాం (42) తన భార్య సాలుదేవితో కలిసి కేశంపేట మండలంలోని వేములనర్వ గ్రామానికి చెందిన పవన్‌కుమార్ మామిడితోటలో కూలీకి కుదిరారు. కొంతకాలంగా రాధేశ్యాం మద్యానికి బానిసగా మారాడు. ఈ నేపథ్యంలో భార్య సాలుదేవితో గొడవ జరగడంతో పాటు భర్తను ఆమె మందలించడంతో మామిడితోటలోని ఓ చెట్టుకు ఉరి వేసుకున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యార్థి ఆత్మహత్య

మంచాల : ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆగపల్లిలో మంగళవారం జరిగింది. మంచాల ఏఎస్సై సతీశ్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన బొర్ర సిద్ధార్థ (16) బయటికి వెళ్తానని ఇంట్లో చెప్పాడు. వెళ్లిన వెంటనే ఇంటికి వచ్చి ఎవరూలేని సమయంలో ఇంట్లో ఉరివేసున్నాడు. మృతుడికి తల్లిదండ్రులతో పాటు నలుగురు అక్కలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సిద్ధార్థ (ఫైల్)

బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం..

మియాపూర్ ఏప్రిల్ 1: వివేకానంద నగర్ డివిజన్ సుమిత్ర నగర్ జాతీయ రహదారిపై చైతన్యనగర్ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రా న్ని డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ.. వేసవిలో బాటసారిగా దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ..కొన్ని సంవత్సరాలుగా ఈ సంస్థ తమ సేవలను అందిస్తూ ప్రజలకు తాగునీటిని అందిస్తుండడం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత గొట్టి మొక్కల పెద్ద భాస్కరరావు, కమిటీ సభ్యులు బాలరాజు నరసింహచారి, కేఎన్ రెడ్డి, కృష్ణంరాజు యాదగిరి, అనిల్‌కుమార్, మల్లేశ్, నవీన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

బడంగ్‌పేట్, ఏప్రిల్1: బాలా పూర్ గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ డిమాండ్ చేశారు. చట్టానికి వ్యతిరేకంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానం చేయాలని ఆయన కోరారు. మత్తుకు బానిసై యువత బతుకును ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు తాగి చిన్న వయసులోనే మృతి చెందుతున్నారని వాపోయారు. గంజాయిని నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందుతుందని ఆయన మండిపడ్డారు. మత్తుకు బానిసైన యువత డబ్బుల కోసం తల్లిదండ్రులను సైతం ఇబ్బందులు పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తాగిన మత్తులో అమ్మాయిలపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్‌లో జరిగిన సంఘటన అందుకు ఉదాహరణ అన్నారు. ప్రతిరోజు ఏదో ఒక చోట ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుం టున్నాయని ఆయన మండిపడ్డారు. పోలీస్ అధికారులు మత్తు పదార్థాలు నియంత్రించడంలో ఎందుకు అలసత్వం వ హిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు దృష్టి పెట్టి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

14వరకు దరఖాస్తు చేసుకోవాలి

మొయినాబాద్, మార్చి 1 : గ్రామీణ నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ కింద రుణాలు ఇవ్వడానికి ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీవో సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31 వరకు ఉన్న గడువును ఈ నెల 14వరకు పొడిగించినట్లు ఆమె తెలిపారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గడువు పొడిగింపు

ఆమనగల్లు : రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తు గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగించినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు మీ సేవా కేంద్రం, మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

యువకుడి అదృశ్యం

రాజేశ్(ఫైల్)

కేశంపేట, ఏప్రిల్ 1 : ఓ యువకుడు అదృశ్యమైన ఘటనలో కేశంపేట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. సీఐ నరహరి తెలిపిన వివరాలు.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన రాజు శౌలి, రాజేష్‌శౌలి ఇద్దరు అన్నాదమ్ముళ్లు కేశంపేట మండలంలోని నిర్దవెల్లి శివారులోగల ఇండిబ్రో కోళ్ల ఫారంలో కూలీలుగా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మార్చి 22న రాజేశ్(27) ఎవరికీ చెప్పకుండా కోళ్ల ఫారం నుంచి బయటకు వెళ్లాడు. కుటుంబ సభ్యులు, బంధువులకు ఫోన్ చేసినా ఆచూకీ లభించలేదు. రాజేశ్ మానసిక స్థితి గతకొంతకాలంగా బాగాలేదని సోదరుడు రాజుశౌలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

మట్టి ట్రాక్టర్ల పట్టివేత

కేశంపేట, ఏప్రిల్ 1 : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను కేశంపేట పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. సీఐ నరహరి తెలిపిన వివరాలు.. కేశంపేట మండలం కాకునూరులో కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసులు ట్రాక్టర్లను నిలిపి ప్రశ్నించగా డ్రైవర్లు ఎలాంటి అనుమతి పత్రాలు చూయించలేదు. ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. అనుమతి లేకుండా మట్టి, ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కడ్తాల్, ఏప్రిల్ 1 : మండల కేంద్రానికి చెందిన పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం ఉదయం ఉప్పల వెంకటేశ్, వెంకటేశ్‌గుప్తా సమకూర్చిన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి నాయకులు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు రవికుమార్, దాసు, సురేశ్, శ్రీశైలం, సోనూ, మణికంఠ, కరుణాకర్, రాఘవ, శంకర్, విష్ణు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని పల్లెచెల్కతండాలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. తండాలో వివిధ కారణాలతో మరణించిన విస్లావత్ రాజు, మేరావత్ వెంకటయ్య, విస్లావత్ రాము, విస్లావత్ శ్రీను కుటుంబాలను పరామర్శించి రాధాకృష్ణ ట్రస్టు తరపున మృతుల కుటుంబాలకు రూ.ఐదు వేల చొప్పున రూ.20 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు లోకేశ్‌నాయక్, నర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీ రమేశ్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్, బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు శ్రీను నాయక్, నాయకులు జంగయ్యగౌడ్, బీచ్యా నాయక్, మధు, భీమ్‌లాల్, సక్రు, రాంకోటి, మోతీలాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

గ్రూప్-1లో రాష్ట్ర స్థాయి ర్యాంకర్‌కు సన్మానం

ఆమనగల్లులో మల్లేశ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న మాజీ జడ్పీటీసీ హరిప్రసాద్

ఆమనగల్లు, ఏప్రిల్ 1 : ఇటీవల వెల్లడైన గ్రూప్-1లో రాష్ట్ర స్థాయిలో 187 ర్యాంకు, మల్టీజోన్ 2 విభాగంలో 92వ ర్యాంకు సాధించిన ఆమనగల్లు పట్టణానికి చెందిన కావటి మల్లేశ్‌యాదవ్‌ను మంగళవారం మాజీ జడ్పీటీసీ సభ్యుడు కండె హరి ప్రసాద్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, ఆకుతోటపల్లి వాకింగ్ గ్రూప్ సభ్యులు వేర్వేరుగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రూప్-1 లో ఉత్తమ ర్యాంకు సాధించి ఆమనగల్లు మండలం, పట్టణానికి పేరు తేవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కావటి మల్లేశ్‌ను ఆదర్శంగా తీసుకుని యువకులు మరెన్నో అత్యుత్తమ జాబ్‌లు సాధించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లలితమ్మ, రిటైర్డ్ తహసీల్దార్ రామచంద్రయ్య, నాయకులు బైకని శ్రీశైలం, గోరటి నర్సింహ, తల్లోజు వెంకటయ్య, దుడ్డు ఆంజనేయులు యాదవ్, కంబాలపల్లి శ్రీను, కడారి మహేష్ యాదవ్, తిరుపతయ్య గౌడ్, మల్లేష్, రాకేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న పాండు ముదిరాజ్, సంఘం నాయకులు

కందుకూరు ఏప్రిల్ 1. మానవతా దృక్పథంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి వెళ్లిన పోలెమోని కుమార్ ముదిరాజ్ మృతి చందడంతో కుమార్ పేద కుటుంబం కావడం వల్ల ముదిరాజ్‌సంఘం నాయకులు అందరూ కలిసి గ్రామ గ్రామం నుంచి ముదిరాజులు ముందుకు వచ్చి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో చెయ్యి చెయ్యి కలిపి రూ. 54 వేల రూపాయలను జమ చేసి అతడి కుటుంబానికి అందజేసిన అనంతరం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల పాండు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల లో పేద కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. కుమార్ మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్,కొరివి సురేందర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు కాకి మధు ముదిరాజ్, సుదర్శన్, ఎడ్ల ఉదయ్, వెంకటేశం, శ్రీనివాస్, సురేశ్, గణేశ్, కరుణాకర్, లక్ష్మణ్, పాండు, నాగేశ్, నరహరి, శ్రీశైలం, వెంకటేశ్ ముదిరాజ్, స్వామి, శివ ముదిరాజ్, సాయి పాల్గొన్నారు.

క్రమంగా తాగునీటిని సరాఫరా చేయాలి

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

మణికొండ, ఏప్రిల్ 1 : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న 'గుడ్ మార్నింగ్ మణికొండ' ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ పార్క్, తులిప్ గార్డెన్ కాలనీలలోని మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు అనేక సమస్యలను నాయకులు దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. చట్ట విరుద్ధంగా గత సంవత్సరం డిసెంబర్‌లో తెలంగాణ మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు చెప్పా పెట్టకుండా ఆస్తి పన్ను పెంచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కొంత మందికే పెంచి, నేటి నుంచి మొదలయ్యే ఈ సంవత్సరం అందరికీ పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంపై మణికొండ మున్సిపాలిటీ ఒక ప్రకటన చేయాలని బీఆర్ఎస్ పార్టీ గట్టిగా డిమాండ్ చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. అదేవిధంగా మంచినీటి కొరత తీవ్రంగా ఉన్నదని అందుకు తోడు జలమండలి వాటర్ లైన్లను అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి నీటి సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సీతారాం ధ